సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 4 మే 2024
పేజీలు : 10

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో... రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03): లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పారదర్శకంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రెండవ దశ , ఈ వి ఎం,బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా , ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. మిగతా 2లో

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

# గెలుపుకు కృషి చేయాలి

▶▶ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ▶▶ మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 03)ః

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. వికారాబాద్ తనంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ మండలం సర్పన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ పార్టీకి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లావుద్దీన్, మాజీ సర్పంచ్ చింతల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, బీసీ సెల్ విలేజ్ కమిటీ అధ్యక్షుడు ముష్టి సత్యయ్య, కార్మిక విభాగం ప్రభాకర్,బిఆర్ఎస్ కార్యకర్తలు రాములు, చిన్న అనంతయ్య, యాదయ్య, లక్ష్మారెడ్డి, వెంకటయ్య, నసీర్ మియా, రఫీయోదిన్, కాజా మియా, ఉమ్మర్, ఈశ్వర్ లు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### మణికొండలో సీతారెడ్డి

## ఇంటింటి ప్రచారం



మణికొండ, మేజర్‌న్యూస్ (మే 03) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేస్తూ... ప్రతి ఓటర్‌ను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ ప్తి చేశారు. అనంతరం మణికొండలో ఏర్పాటు చేసిన రోడ్ షో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారెడ్డి మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాల రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలో చొక్కుకున్నట్లు అవుతుందని ఆమె వివరించారు. మహిళల సంక్షేమం కోసం రాబోయే రోజులలో కాంగ్రెస్ పెద్ద పార్టీ పీట వేస్తుందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి రంజిత్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేసిన.

# సీఎం రేవంత్ రెడ్డిపై విశ్వేశ్వర్ రెడ్డి ఫైర్





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 03) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ప్రచార సభలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీపై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని, సంస్కారం లేని భాషను ఉపయోగిస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకులు, ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి భాష తెలంగాణ గౌరవాన్ని తగ్గిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాష్ట్రానికి కోట్లాది రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిందని విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. ఉచిత బియ్యం, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రైతులకు సబ్సిడీపై ఎరువులను అందించిన విషయాన్ని ఆయన వివరించారు. ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి, రుణ మాఫీ పేరు చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డుని ఇస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

వ్యక్తిగత విమర్శలు మంచిది కాదు..

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి తన పైన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హితవు పలికారు. రంజిత్ రెడ్డి తన పైన, తన ప్రధాన అనుచరులపైన గతంలో తప్పుడు కేసులు పెట్టించాడని ఆరోపించారు. ఆయనకు దమ్ముంటే భార్య, తల్లిపై విమర్శలు మాని ప్రజా సమస్యలపై స్పందించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం ఇలాంటి ఉపయోగకరమైన పనులు చేయలేదని అన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసే తన మెజార్టీని తగ్గించేందుకు, తన పేరుతోనే ఉన్న కొంత మందితో నామినేషన్లు వేయించి ప్రజలను అయోమయానికి గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం కాదు

భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విధానాలను ముందుకు తీసుకుపోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో రిజర్వేషన్లను కొనసాగిస్తామని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. రాజ్యాంగ స్ఫూర్తికి, సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కొన్ని వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించిందని, వాటిని మాత్రమే భారతీయ జనతా పార్టీ రద్దు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిజమైన మతతత్వ పార్టీ అని, అందుకే ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ వయనాడు పారిపోయి పోటీ చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సునీత, పోరెడ్డి కిషన్, మల్లేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం, ప్రజాసామ్యం కాంగ్రెస్ పార్టీతో రక్షణ : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 03): కాంగ్రెస్ పార్టీతోనే రాజ్యాంగం, ప్రజాసామ్యం కూనికాదని, రక్షణగా నిలబడుతుందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో వట్నాల ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... పది సంవత్సరాల బీజేపీ పాలనలో 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ భర్తీ చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. దేశంలో సంక్షేమం చేసిందని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో పేదోడిని దోచి పెద్దోనికి పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో నాయకులు రాణప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు నర్సింహచారీ, కృష్ణ రామ్ భూపాల్‌రెడ్డి, సదానంద్ గౌడ్, లక్ష్మణ్, మంద సాయిలు, మూల హన్మంత్‌రరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డ, వీరారెడ్డి, కృష్ణయ్య, నర్సింహ, ప్రశాంత్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్,పారేషా, జంగమ్మ. శ్రీను, ఏకుల మహేందర్, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రామకృష్ణ, రవీందర్ ప్రవీణ్, ప్రశాంత్, వెంకటేష్, మహేష్, రాజ్‌కోటి, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల చెర నుంచి శిఖం భూములకు విముక్తి

**- పలుమార్లు హెచ్చరించిన మారని తీరు - అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు తప్పవంటున్న అధికారులు**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 03):అక్రమార్కుల చెర నుంచి ఎఫ్ టిఎల్,శిఖం భూములకు విముక్తి కలిగించారు ఇరిగేషన్ అధికారులు.జల్ పల్లి మున్సిపాలిటీ తాళ్లకుంటలో సర్వేనెంబర్ 169,208,211,212, 213లో గలఎఫ్ టిఎల్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని పలుమార్లు హెచ్చరించిన తీరు మారకపోవడంతో శుక్రవారం ఇరిగేషన్ అధికారులు ఏఈఈ గంగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, రాజు,మున్సిపల్ సిబ్బందితో కలిసి జెసిబితో ఒక ఇల్లు,రెండు బేస్మెంట్లు, ఒక రేకుల షెడ్డు కూల్చి వేశారు. గత సంవత్సరం జనవరి 4న ఇదే తాలకుంటలో ఎఫ్ టిఎల్ శిఖం భూమి కబ్జా చేసి అక్రమంగా ఇల్లు నిర్మించిన వాటిని అధికారులు కూల్చిన కానీ అక్రమార్కుల తీరు మాత్రం మారడం లేదంటున్నారు.ఇకపై బఫర్ జోన్,ఎఫ్ టీఎల్ లో గల భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో... రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

***మొదటిపేజీ తరువాయి...*** శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఈవిఎం యంత్రాల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు . జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్గిరి, కుకట్ పల్లి, కుత్బు ల్లాపూర్, ఉప్పల్, ఎల్ బి నగర్, ఆరు నియోజకవర్గాలలో గల 2996 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 1476 బ్యాలెట్ యూనిట్లు, 827 వివి ప్యాట్ లు కేటాయించగా, మల్కాజిగిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్ లు, 1044బ్యాలెట్ యూనిట్లు, 585 వివి ప్యాట్ లను, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 1042 బ్యాలెట్ యూనిట్లు, 583 వివి ప్యాట్ లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 కంట్రోల్ యూనిట్లు, 1480 బ్యాలెట్ యూనిట్లు,828 వివి ప్యాట్ లు , ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 కంట్రోల్ యూనిట్లు, 1016 బ్యాలెట్ యూనిట్లు, 569 వివి ప్యాట్ లు,ఎల్ బి నగర్ నియోజకవర్గ పరిధిలో 571 పోలింగ్ స్టేషన్లకు 713 కంట్రోల్ యూనిట్లు , 1428 బ్యాలెట్ యూనిట్లు , 799 వివి ప్యాట్ లు, మొత్తం 3742 సియు లు, 7486 బియు లు, 4191 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**కిసాన్ సేల్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మర్రి పల్లి అంజయ్య**



యాచారం మేజర్ న్యూస్ ( మే 03): మండల పరిధిలో మొండి గౌరెల్లి లో బూత్అ ధ్యక్షులు గూడాల వెంకటేష్. శెట్టిపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్పల్లి అంజయ్య యాదవ్ హాజరయ్యారు. అనంతమైన మాట్లాడుతూ... వేసవిలో ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడం వలన ఉపాధి కూలీలకు మజ్జిగ వారి ఉపశమన కోసం ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే మే 13న పార్లమెంట్ ఎన్నికల్లో నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు వైద్యుడు బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల యాదగిరి రడ్డి. బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్. ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి నక్క శ్రీనివాస్ యాదవ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రం శైలజ మాజీ ఉపసర్పంచ్ మాదం జంగయ్య మార్చి వార్డు మెంబర్ మర్రిపల్లి సోమశేఖర్ బిజెపి సీనియర్ నాయకులు వీర బొమ్మల శ్రీనివాసగుప్త. మల్లేష్ యాదవ్ సందీప్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణ స్కీమ్‌లో ఎంపిక అయిన నేరెళ్ల భాను ప్రసాద్





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 03): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న నేరెళ్ల భాను ప్రసాద్ జిల్లా స్థాయిలో జరిగిన ప్రేరణ స్కీం పోటీల్లో పాల్గొని రంగారెడ్డి జిల్లా తరవున సెలెక్ట్ అయ్యాడని పాఠశాల ప్రిన్సిపల్ ఎం సుధాకర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేరణ స్కీం లో అవకాశం రావడమే కష్టం, వచ్చిన అవకాశాన్ని శ్రద్ధతో ఉపయోగించుకోవడం అసలైన విద్యార్థులక్షణమని అన్నారు. ఈ ప్రేరణ స్కీం దేశ భవిష్యత్తును మారుస్తుందని అన్నారు. ఈ అవకాశం తమ స్కూల్ విద్యార్థికి దక్కడం గర్వనీయమని కొనియాడారు. జడ్.పి.హెచ్.ఎస్ ఎలిమినేడు పదవ తరగతి ఫలితాల్లో మండలంలో రెండవ స్థానం దక్కడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, అరుణ, బాలా చారి, బీరప్ప, గ్రామస్తులు బుట్టి గణేష్, బజారు బిక్షపతి, మహేందర్, ఐలయ్య, రమేష్, మల్లేష్, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జోరుగా సిపిఎం ప్రచారం



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 03): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి అనుబంధ గ్రామమైన ఏన్గల్ గూడలో సిపిఎం భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలంటూ ఇంటింటికి ప్రచారం నిర్వహించిన సిపిఎం శ్రేణులు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యాచరణ సభ్యులు జగన్ వెంకటేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం హాయంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు లాంటి చట్టాలను తీసుకువచ్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందని అన్నారు. జహంగీర్ ను పార్లమెంటుకు పంపించడం ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజా సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చెరుకుల నరసింహ, యంగల్గుడా శాఖ కార్యదర్శి యాదగిరి, ప్రభాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో యువతకు రాజకీయ అవకాశాలు -కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ తనయుడు సాయికిరణ్ గౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 03) ః రానున్న కాంగ్రెస్ పాలనలో యువతకు మంచి రాజకీయ అవకాశాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీటీసీ తాళ్ల సాయన్నగౌడ్ తనయుడు తాళ్ల సాయికిరణ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీని వీడి రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేవెళ్ల గడ్డంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనతో యువతకు రాజకీయ అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. పార్టీలో చేరినవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈసందర్భంగా తాళ్ల సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంతో పని చేస్తానని, పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, ప్రచార కమిటీ కన్వీనర్ సున్నపు వసంతం తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి జిల్లా రథసారధి చల్లారెడ్డికి శుక్రవారం కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మేజర్‌న్యూస్, కందుకూరు

# ఎన్నికల నిబంధనలు పాటించాల్సిందే..

● అతిక్రమిస్తే శిక్ష ఎదుర్కోవాల్సిందే ● తెలిసి, తెలియక జరిగినా బాధ్యులు అభ్యర్థులే ● అనుచరులనూ అప్రమత్తంగా ఉంచాల్సింది అభ్యర్థులే ● కోడ్ అమలులో ఉండగా అన్నీ కమిషన్ కనుసన్నల్లోనే

*ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకం. ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వానికి ఓ మార్గం. ఏ ఎన్నికలైనా ప్రజాభిప్రాయాన్ని వంద శాతం ప్రతిబింబించేలా ఉండాలి. ఇందుకు నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ జరగాలి. అలా జరిగేందుకు రాజ్యాంగంఏర్పాటుచేసిన వ్యవస్థే కేంద్ర ఎన్నికల సంఘం. దీనికి అనుబంధంగా రాష్ట్ర స్థాయి కమిషన్లు ఉంటాయి. దేశంలో జరిగే ఏ స్థాయి ఎన్నికలైనా ఎన్నికల సంఘం ప్రత్యక్ష, పరోక్ష అజమాయిషీలోనే జరుగుతాయి. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉంది. అంటే రాజకీయ పక్షాలు, ప్రతినిధులు చట్టంలో ఉన్నట్టే. ఈ నేపథ్యంలో ఎన్నికల చట్టాలు, నియమ నిబంధనల గురించి తెలుసుకుందాం.*



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 3) :ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణంవ్యవస్థలన్నీ ఎన్నికల సంఘం పరిధిలోకి వెళతాయి. ఈసీ కనుసన్నల్లోనే నడుచుకోవాల్సి ఉంటుంది. అందువల్ల కోడ్ అమలులో ఉండగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎంత జాగ్రత్తగా ఉంటే వారి భవిష్యత్తుకు అంత మంచిది. సార్వత్రిక ఎన్నికలు ఐదేళ్లకొకసారి నిర్వహించాలని రాజ్యాంగం నిర్దేశించింది. అనివార్య కారణాలు, ప్రభుత్వాల అనిశ్చితి, పాలకుల నిర్ణయాల వల్ల కొంచెం అటూ ఇటుగా జరగొచ్చు. ఎప్పుడు నిర్వహించినా ఎన్నికల నిర్వహణ మహాక్రతువు. అధికారం దక్కించుకునేందుకు రాజకీయ పక్షాలు ఎంతగా కష్టపడాలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అంతకు రెట్టింపు కష్టపడాలి. ఈ క్రమంలో ఎవరు ఎన్నికల నియమావళిని అతిక్రమించినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తారు. ఆ తర్వాత చర్యలు తప్పవు. అందువల్ల ఎన్నికల ప్రచారం సందర్భంలో రాజకీయ పార్టీలు, నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు...ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే ఇబ్బందుల్లో పడినట్టే. సాధారణ పౌరులు, ఓటర్లు, ఎవరు ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసినా కమిషన్ తక్షణం విచారణకు ఆదేశిస్తుంది. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ 13న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఘట్టం, పరిశీలన, ఉపసంహరణ తంతు ముగిసింది. ఇక ఎన్నికలు జరగడమే తరువాయి. అయితే అభ్యర్థులు, పార్టీలకు గెలుపు ఎంత ముఖ్యమో ఎన్నికల నియమావళికి లోబడిపనిచేయడం అంతే ముఖ్యం.

**కులమతాలను రెచ్చగొడితే...:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు,నాయకులు, అభ్యర్థులు తమ ప్రసంగాల్లో కుల, మతాలను రెచ్చగొట్టేవిధంగా మాట్లాడకూడదు. ఎవరైనా ఆ విధంగా చేసినట్లయితే ఎన్నికల చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం సాధారణ పౌరులు కూడా ఫిర్యాదు చేయొచ్చు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా వర్గ విభేధాలు సృష్టించే ప్రయత్నం చేస్తే సెక్షన్ 125 ప్రకారం మూడేళ్లపాటు జైలుశిక్ష, జరిమానా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో రెండూ విధించే అధికారం కోర్టుకు ఉంటుంది.

**48 గంటల ముందే ప్రచారానికి తెర :**

ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలి. ఒక వేళ ఏ పార్టీకి సంబంధించిన నాయకులు, అభ్యర్థులైనా తర్వాత సభలు, సమావేశాలు నిర్వహించినట్టు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు అందితే సెక్షన్ 126 ప్రకారం శిక్ష తప్పదు. ఫిర్యాదుదారుడు అందించిన సాక్ష్యాధారాల ప్రకారం రెండేళ్లు జైలు శిక్ష లేదా జరిమానా విధిస్తారు. ఎన్నికల సభలు, సమావేశాలు, ప్రచారం సందర్భంలో అల్లర్లు సృష్టించినట్టు రుజువైతే పోలీసులు బాధ్యులైన మూకలను చట్టంలోని 127 సెక్షన్ ప్రకారం అరెస్టు చేయవచ్చు. రుజువైతే కనీసం ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 2వేల వరకు జరిమానా తప్పదు.

**పోలింగ్ సిబ్బందికి చిక్కులే...:**

చట్టంలోని 129 సెక్షన్ ప్రకారం ఎన్నికల అధికారులు, సిబ్బంది, పోలీసులు ఏ పార్టీకి చెందిన అభ్యర్థికైనా బహిరంగంగా, లోపాయికారీగా సహకరిస్తే చిక్కుల్లో పడతారు. అలా చేసినట్టు ఉద్యోగులపై ఫిర్యాదులు అందితే, కమిషన్ విచారణ జరుపుతుంది. నేరం రుజువైతే ఉద్యోగులకు కనీసం మూడు నెలల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పోలింగ్ ఏజెంట్లుగా, ఓట్ల లెక్కింపుఏజెంట్లుగా పార్టీల తరుపున వెళితే అటువంటి వారిపై ఫిర్యాదులు అందితే కమిషన్ సెక్షన్ 134ఎ ప్రకారం చర్యలు చేపట్టనున్నది. నేరం రుజువైతే కనీసం మూడు నెలలు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు.

**ఈవీఎంలు అపహరిస్తే ఏడాది జైలు :**

పోలింగ్ కేంద్రాల నుంచి అల్లరి మూకలు ఈవీఎంలు అపహరిస్తే అటువంటి వారిపై పోలీసులు చట్టంలోని 135వ సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేస్తారు. దుండగులకు ఏడాది జైలు శిక్ష, రూ500 జరిమానా విధించే అవకాశం ఉంది. ఎన్నికల సందర్భంగా ఎవరైనా మారణాయుధాలతో తిరగడం నేరం. సంబంధిత పోలీసులు మారణాయుధాలతో పట్టుబడిన వ్యక్తులకు రెండు నెలల జైలుశిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. పోలింగ్ కేంద్రానికి వెళ్లేసరికే మీ ఓటు ఎవరైనా వేసేస్తే పోలింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. మీ ఓటుకు సంబంధించి సరైన ఆధారాలు చూపిస్తే, ఓటు దుర్వినియోగం అయినట్టు తేలితే పోలింగ్ అధికారి మీకు ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. దీన్నే ఛాలెంజింగ్ ఓటు అంటారు. దీన్ని బ్యాలెట్ బాక్స్ లో కాకుండా ప్రత్యేకంగా భద్రపరుస్తారు.

**బహిరంగంగా ఓటేసినా ఇబ్బందే...:**

ఎన్నికల నిబంధనావళి ప్రకారం ఓటు వేసేప్రక్రియ రహస్యంగా సాగాలి. ఓటర్లు ఎవరైనా బహిరంగంగా ఓటు వేస్తే ఆ ఓటరుకు చట్టం ప్రకారం మూడు నెలల జైలు, జరిమానా విధిస్తారు. ఓటేసే వారు నియమ నిబంధనలు పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్లలోపు ఎన్నికల ప్రచారాన్ని కమిషన్ నిషేధించింది. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రచారం చేస్తే ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు బాధ్యత వహించాల్సి వస్తుంది. పోలింగ్ కేంద్రానికి సమీపంలో ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకునే అధికారం కమిషన్ కల్పించింది. అభ్యర్థులు, ఓటర్లు ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టం ఆగ్రహానికి గురికావల్సిందే.

# కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

శామీరేపేట, మేజర్ న్యూస్ (మే 03):
మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో మంచి అవగాహన ఏర్పడిందని, తప్పకుండా మల్కాజిగిరి కాంగ్రేస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డి అత్యదిక మెజారిటీతో గెలవటం ఖాయమని సీనియర్ ఉద్యమకారులు, సేవాదళ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. శుక్రవారం శామీర్పేట హెడ్ కోటర్స్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా నాయకుడు ప్రజల వద్దకు పాలన అని పోరాడుతున్న వ్యక్తి అన్నారు. శామీర్‌పేటలో నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్, ఎంపిటిసి దపు సాయిబాబా, మాజీ ఎంపిటిసి ఎమ్ మహేందర్ యాదవ్, జ్యోతి, వంగ నర్సింహా రెడ్డిలతో ఇంటింటి ప్రచారంలో అఫ్జల్ ఖాన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల అనూహ్య మద్దతు లభిస్తోందని అన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు నాయకులు ఎమ్ ఆంజనేయులు, మేడి రవి, బాల్ రాం, మధు, వలపు ఎల్లం, బుచ్చి బాబు, కుమ్మరి వెంకటేష్, సోనీ, నిరుడు మహేందర్, యాదగిరి, బ, సోగాడ బాల్ రాజ్,దర్శన్, జూపల్లి వెంకటేష్ , షాఘంటి శ్రీనివాస్, మేడి భాస్కర్, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.



## శివరాంనగర్ కాలనీలో సీతమ్మ గడపగడప ప్రచారం

### కలసి నడుద్దాం... కాంగ్రెస్ పార్టీని గెలిపిద్ధాం: లిసీతా రెడ్డి



**శివరాం నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రంజిత్ రెడ్డి భార్య సీతారెడ్డి**

వికారాబాద్,మేజర్ న్యూస్ (మే03):చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి తరపున ఆయన సతీమణి గడ్డం సీతారెడ్డి గారు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివరాంనగర్ కాలనీలో శుక్రవారం గడప గడప ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం సీతారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పేదలకు ఆరు గ్యారంటీ వస్తాయని చెప్పారు. హస్తం గుర్తుకే ఓటేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కుమార్, కౌన్సిలర్లు మోముల స్వాతి రాజ్ కుమార్, గాయత్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



కీసర,మేజర్ న్యూస్:చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నృసింహ్మా స్వామి ఆలయంలో శుక్రవారం షోడశ (16) వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ గౌడ్ నివాసం నుంచి స్వామివారి గ్రామోత్సవం ఊరేగింపును ఎంతో వైభవంగా నిర్వహిం చారు. లక్ష్మీ నృర్సింహ్మా స్వామి అవతారం లో భక్తుడి ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.



## బకాయి పడిన జీతాలు ఇవ్వాలని ఎన్ఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్యూరిటీ గార్డ్స్ డిమాండ్

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 03):నల్ల నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సెక్యూరిటీ సేవలు అందిస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని సెక్యూరిటీ గార్డ్స్ పేర్కొన్నారు.ఎక్స్ పర్ట్ ఫోర్స్ సెక్యూరిటీ సర్వీసెస్ తరపున సేవలు అందిస్తున్న తమకు కళాశాల యాజమాన్యం తమ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థకు బకాయిలు చెల్లించడం లేదని, దాదాపుగా రెండు లక్షల 70 వేల రూపాయలు బకాయిలు విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇదే విషయమై సంస్థ చైర్మన్, మార్కెటింగ్ జిఎం లు అనేకమార్లు కళాశాల యాజమాన్యాన్ని అడుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే తమ జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 03): పేదల సంక్షేమ, అభ్యున్నతి గురించి ఆలోచించేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి మౌళిక వసతులు దక్కినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలతో అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా శుక్రవారం కడ్తాల్ మండలం చల్లంపల్లి, వంపుగూడ గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధకార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాటిస్తే తప్పదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించే బాధ్యత తనదన్నారు. ప్రతి పేద కుటుంబంలో ప్రతి మహిళకు మహిళా సంఘం ద్వారా వడ్డీ లేకుండా లక్ష రూపాయల సాయం అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 50% రిజర్వేషన్ కూడా కల్పిస్తున్నామన్నారు. పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు కాలం చెల్లిందని, ఓట్లతో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి మల్లురవిని భారి మేజార్టితో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నేత బీక్యనాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, అశోక్, , తిరుపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్, బాబులాల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేతావత్ హీరాసింగ్‌నాయక్, నాయకులు క్యామ రాజేష్, తులసిరామ్, కిరణ్, శ్రీకాంత్, రవి, ఇమ్రాన్, మహేష్, నరేష్, శ్రీశైలం, సురేష్, కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ బావుటా

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03) : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ అనిత వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలతో విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాకే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే దూకుడుతో కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీ కట్టబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్, గోపాల్ ముదిరాజ్, టింకురెడ్డి, సంగారెడ్డి, రాజిరెడ్డి, నరేందర్, సదానంద్, ప్రవీణ్ ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ అమీన్, తలారి ప్రేమ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నవీన్‌కుమార్, అజయ్‌బాబు, సందీప్, వినయ్‌రెడ్డి, శశికుమార్, నరేష్‌గౌడ్, సంపత్‌గౌడ్, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డి ఆశా...శ్వాస చేవెళ్ల భూములపైనే

## -విశ్వేశ్వర్‌రెడ్డి దోతీ కడితే నీకేందుకు
## -ఆరు గ్యారంటిలో ఏ గ్యారంటి లేదు
## -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 03) : రంజిత్‌రెడ్డి ఆశా.... శ్వాస చేవెళ్ల ప్రాంత భూములపై అని, చేవెళ్ల ప్రజలపై కాదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రంజిత్‌రెడ్డి నువ్వు ఎక్కడ పుట్టావు.... ఎక్కడ పెరిగావు.... నీ ఆశా ఏందీ.... నీ శ్వాస ఏందీ.... నీ ఆశంతా చేవెళ్ల భూములపై ఉందని తెలిపారు. భూములు అమ్ముకుని హైదరాబాద్ పారిపోతావని తెలిపారు. నీ ఐదేళ్ల పాలనలో ఏ ఊర్లో రోడ్డు వేశావు.... ఏ ఊరికి నీళ్లిచ్చావ్.... అని ప్రశ్నించారు. నీ ఫాంహౌస్‌కు డబుల్ రోడ్డు వేయించుకున్నావని, గ్రామాలకు వెళ్లే రోడ్లు ఏ ఒక్కటి వేయాలేవన్నారు. ఇంద్రారెడ్డి పేరుమీద ఉన్న గ్రౌండ్‌ను స్వంత నిధులు పెట్టి నిర్మించానని చెప్పుకుని నీ పేరు పెట్టుకోవడం ఎంతవరకు సమాంజసమన్నారు. ఆ నిధులు ఎక్కడివో ప్రజలకు తెలుపాలన్నారు. ఇంద్రారెడ్డి పేరు మార్చే హక్కు నీకు లేదని ధ్వజమెత్తారు. విశ్వేశ్వర్‌రెడ్డి దోతి కడితి నీకేందుకని ప్రశ్నించారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని, నీ అవినీతి అంతా తెలుసని, బహిరంగ చర్చకు నేను ఒక్కడినే వస్తా.... అని సవాల్ విసిరారు. శాశ్వతంగా నువ్వు నిర్మించిన భవనం చూపించాలన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్డు మంజూరు చేయించారని తెలిపారు. రోడ్డు టెండర్లు వేయించానని లెటర్ చూపించావే తప్పా పనులు జరగలేదన్నారు. అబద్దాల చెప్పి పబ్బాం గడిపాయే తప్ప ప్రజలకు చేసిందేమిలేదన్నారు. గుడ్లను సైతం అంగన్‌వాడీలకు, ఆసుపత్రులకు అమ్ముకున్నావన్నారు. దాన కుంభకోణం, హన్మంతుని గుడి కూల్చి వ్యాపారం చేశావన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సునీతారెడ్డిని కాదని రంజిత్‌రెడ్డికి ఏ ప్రయోజనం కోసం టికెట్ ఇచ్చారో.... ప్రజలకు తెలపాలన్నారు. రంజిత్‌రెడ్డి రేవంత్‌రెడ్డిని నోటికొచ్చినట్లు తిట్టారని, ఇప్పుడు రంజిత్‌రెడ్డి కోసం



ముఖ్యమంత్రి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. దొరల పాలన సాగించిన కేసీఆర్‌కు ప్రస్తుతం ఊరు, పేరు లేకుండా చేశారని, తెలంగాణ గాంధీ అని చెప్పుకున్న కేసీఆర్‌ను ప్రజలు ఎక్కడ ఉంచారో.... తెలుసుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను తిట్టి అధికారం చేపట్టారని చెప్పారు. రేవంత్‌రెడ్డిని తిట్టిన వాళ్లను ఆయన పార్టీలో చేర్చుకుంటున్నారని, పార్టీలో చేర్చుకునేవారికి కాకుండా చేరేవారికి అయిన సిగ్గు లేదా అని ధ్వజమెత్తారు. అభివృద్ధిని గాలికి వదిలేశారని, ఆరు గ్యారంటిల్లో ఏ గ్యారంటి లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సులు లేవని, సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను నట్టేటా ముంచారన్నారు. రైతుబంధు బంద్ అయ్యిందని, రుణమాఫీ, ఫించన్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఆగిపోయాయని, ప్రభుత్వం గాడి తప్పిందన్నారు. ఎన్నికల్లో మాట్లాడినట్టు రాజకీయాలు మాట్లాడితే రాష్ట్ర ప్రజల బాగోగులు ఎవరు చూస్తారని ప్రశ్నించారు. దేశం సురక్ష, సుభిక్షంగా ఉండాలంటే మోడీ అధికారంలోకి రావాలన్నారు. 400సీట్లతో బీజేపీ అధికారం చేపడతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ హయంలోనే రాజ్యాంగం ఎన్నోసార్లు మార్చారని గుర్తు చేశారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, వైభవ్‌రెడ్డి, కృష్ణమోహన్, గూడెపు సత్తయ్య, రాంచెంద్రయ్య తదితరులు ఉన్నారు.

# జల్ పల్లిలో రాలిపోతున్న గులాబీ....నేతలు

**బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ లక్ష్మీనారాయణ**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 03):పార్లమెంట్ ఎన్నికలవేళ జల్ పల్లి గులాబి పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.బిఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నివాసంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో పాటు 50 మంది బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని గ్రహించి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నామని అన్నారు. సంవత్సరాల తరబడి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గా ఉన్న తమ కాలనీకి ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీని నమ్ముకోని ఉంటే బోడి గుండు మీద మల్లెచెండు పెట్టుకున్నట్టు ఉందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కే శ్రీకాంత్, దేవరాయ సుధాకర్, శ్రీకాంత్ డాక్టర్, జె మల్లేష్,హనుమంతు, ఎస్ నరసింహ,వెంకటేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 03): కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల గారడితో ప్రజలు అయోమయంలో పడేసారని కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డిలు అన్నారు. చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా శుక్రవారం మండల పరిధిలోని కందుకూరు, మండల కేంద్రంలో గ్రామాలలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ అధినేత బడుగుబలహీన వర్గాలకు చెందిన జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలు హామి ఇచ్చి ఆరోగ్యలక్ష్మి 10 లక్షల పథకం ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతి పొందక , పేదవారు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తున్నారిని అన్నారు. కరెంట్ బిల్లులు చెలించ వద్దని శూన్య ప్రచారం చేసి, నేడు కరెంట్ బిల్లు అడ్డుగోలిగా వేసి వినియోగదారుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు తప్ప చేయడంలో చేతకాదని నిరూపించినట్లుయిందని విమర్శించారు. ప్రచారంలో ఏంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, కాకి రాములు, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి, సాధ పాండురంగారెడ్డి,సామ ప్రకాష్‌రెడ్డి, దేవేందర్, ఉన్ని వెంకటయ్య, దామోదర్ గౌడ్, దర్శన్‌రెడ్డి, సామయ్య, మోహన్‌రెడ్డి, ఆర్. ప్రవీణ్ నాయక్, బర్కం వెంకటేష్, సూపర్ కృష్ణారెడ్డి, తాళ్ళ కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, వెంకటేష్, రాములు, ఎడ్ల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలి

**మహేశ్వరం యువజన కాంగ్రెసు అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03):చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో 26వ డివిజన్ 260 ,261, 262 బూత్ స్థాయిలలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ హస్తం గుర్తుకే ఓటు వేసి రంజిత్ రెడ్డిని పార్లమెంటుకు పంపాలని ఓటర్లను అభ్యర్థించారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య
- ఇంటింటి ప్రచారం పాల్గొన్న

ఎంపీ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య
- ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవాబుపేట్ ,మేజర్ న్యూస్ (మే 03)ః పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి తరపున శుక్రవారం ఆయన పార్టీ నేతలతో కలిసి నవాబుపేట మండల పరిధిలోని పూలపల్లి, నారే గూడా, అత్తాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీలను గడపగడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల నాయకులు గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ ,సామ వెంకట్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సాయి, ఆంజనేయులు, వైస్ ఎంపీపీ బందేయ్య గౌడ్, చిట్టి గిద్ద బంధ్యయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆనందం, కృష్ణారెడ్డి,గోపాల్, వేమారెడ్డి, అశోక్ ముదిరాజ్,, ప్రసాద్,కర్ణం రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ , బాలమణి, ప్రభావతి, మంజుల, మల్కాయ్య, వసంత్,అనిల్ రాథోడ్, కుమార్, సోహెల్, ఆనంద్, ప్రభాకర్, లక్ష్మణ్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో కూడిన ప్రజా సేవకుడు అతుల్ కుమార్ అంజన్

## రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి జీ.సురేశ్‌కుమార్



అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 3): అంకితభావంతో కూడిన ప్రజా సేవకుడు అతుల్ కుమార్ అంజన్ అని రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేశ్‌కుమార్ అన్నారు. గత సంవత్సర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడంతో కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేశ్‌కుమార్ మాట్లాడుతూ గత 12 ఏళ్లలో 2.14 లక్షల మంది రైతుల ఆత్మహత్యలకు ఎన్డీయే, యూపీఏ ప్రభుత్వాలే కారణమని కుండ బద్దలు కొట్టి చెప్పిన సీపీఐ అగ్రనేత, అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ కంఠం మూగబోయిందన్నారు. వ్యవసాయ కార్మికుల పొట్టకొట్టి కార్పోరేట్ల కడుపు నింపడంలో అటు యూపీఏ అయినా, ఇటు ఎన్డీయే అయినా ఒకటేనని అతుల్ కుమార్ పలు ఉద్యమాల్లో చెప్పడం జరిగిందన్నారు. అతుల్ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం బాధాకరం అన్నారు. సుదీర్ఘ కాలంగా అఖిల భారత కిసాన్ సభకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రైతుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల సాధన కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. రైతుల తలరాతలు మారాలంటే గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డాక్టర్ స్వామినాథన్ కమిటీలో సభ్యుడిగా ప్రభుత్వానికి మేలైన సిఫార్సులు చేశారని తెలిపారు. నరేంద్రమోదీ తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన మహా యోధుడు అతుల్ కుమార్ అంజన్ రైతులకు పది వేల రూపాయల పెన్షన్ కోసం చివరి దాకా పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు భీమేశ్, కౌన్సిలర్ శంకర్‌నాయక్, అనిల్, భీంషానాయక్, శివనాయక్, రమేశ్, గోపాల్, సంజు, పాండ్యా, సంతోష్, నరేశ్, రవి, గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

- చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలి
- ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నే నాగప్ప, రామచంద్రారెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ (న్యూస్ 03)ః చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తరపున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జెన్నీ నాగప్ప ఆధ్వర్యంలో తాండూరు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జన్య నాగప్ప, రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... తాండూర్ శాసనసభ్యులు భుయాని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ, అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను సమకూర్చుకుంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు ఆగస్టు 15న రెండు లక్షల రూపాయల రుణమాఫీ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్నం మల్ రెడ్డి,కొంపల్లి మల్లేశం, బాల పొల్ల శ్రీనివాస్, తలారి నర్సింలు, రాస్నం ఎలరెడ్డి రెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలి

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.బి రాజు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గులాబీ శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 03)ః చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే. బి రాజు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు అని చెప్పి ప్రజలను మోసం చేసిందని చెప్పారు. కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల నడ్డి విరిచి సంపానులకు ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంటుకు పంపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చాకలి మొగులయ్య, పాఠశాల చైర్మన్ చింతకాయల నర్సింహులు, మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షులు బొల్లా నర్సింలు, కావాలి పెద్ద శ్రీనివాస్, ఎరం శ్రీనివాస్, పరమటి పెంటయ్య, జంబు మొగులయ్య, చింతకాయల వెంకటయ్య, చింతకాయల రమేష్, బొల్ల శ్రీశైలం, నక్క పుల్లయ్య, చింతకాయల శ్రీశైలం, మాధవులు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నేతలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 03)ః నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మొండి జంగలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న భీంరెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నేతల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం, సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, నాయకులు మిద్దె భీమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలి

## బండ వెలికిచర్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి



ఎన్నికల ప్రచారంనిర్వహిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే 03)ః దేశంలో 3 వసారి ప్రధానిగా నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరచాలి అంటే చేవెళ్ల ఎంపీగా తెలంగాణ ఉద్యమ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని ఎంపీగా గెలిపించుకోవాలనిజిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ లు అన్నారు. మండల పరిదిలోనిబండ వెలికిచర్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలను వివరించారు.ఉపాధి హామీ కూలీలు కూడా తమ మద్దతు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి అని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలియజేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు లు చంద్రలింగం,మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,మండల కార్యదర్శి శ్రీశైలం ముదిరాజ్, బీజేవై ఎంకన్వీనర్ మహిపాల్,మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, శ్రీనివాస్,సాయి, కృష్ణ,ఆంజనేయులు,లాలయ్య,అంజి,రాజు, అంజిలయ్య, నీలయ్య, రామకృష్ణ, శ్రీను, గుటికే శ్రీను,కృష్ణ,రమేష్,శాంతప్ప,అంజి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి డీకే.అరుణను భారీ మెజారిటీతో గెలిపించాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 3):
మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేశ్, కొడంగల్ పట్టణ అధ్యక్షుడు గంటి సర్వేశ్వర్ తదితరులు కోరారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం స్థానిక జులైవాడలో ఇంటింటి ప్రచారంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో డీకే.అరుణకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజీఐటీ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న

# అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03) : ఓటు అనే ఆయుధంతో ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం మహాత్మగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమాన్ని యంగిస్థాన్ ఫౌండేషన్, ఎన్‌ఎస్‌ఎస్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ హాజరై విద్యార్థులకు ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు అనే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఓటు వేసి తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలన్నారు. ఈ ఎన్నికల్లో అందరూ ఓటు వేయాలన్నారు. యువత ఓటు వేయడంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్

# రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03) : ప్రజలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఓట్లను సాధించడం ఖాయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కిషన్ అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని అన్నారు. ప్రతి నాయకుడు విజయం సాధించాలంటే కార్యకర్తలే ముఖ్య కారణమన్నారు. కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, వేం నరేందర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నర్సింహ్మారెడ్డి, మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్, డప్పు నవీన్‌కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే

**-రంజిత్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు**

**-కాంగ్రెస్ నాయకులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 03) ఃచేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అధికారంలోకి రాగానే అమలు చేశారన్నారు. ప్రజాస్వామ్య పరీరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రంజిత్‌రెడ్డి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. మంచి మనస్సున్న రంజిత్‌రెడ్డి గెలిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని నాంచేరి, ఇంద్రారెడ్డి నగర్, కిష్టాపూర్, మడికట్టు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, బీమయ్య, మండల మహిళా అధ్యక్షులు దేవర సమతారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సరితారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, మద్దెల జంగయ్య, పెంటయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కన్నీళ్లు తెప్పిస్తున్న కాంగ్రెస్ పాలన

**-కారు గుర్తుకు ఓటేసి కాసానిని గెలిపించాలి**

**-బీఆర్ఎస్ నాయకులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 03) ః కాంగ్రెస్ పాలన ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శేరి శివారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తరుపున శుక్రవారం మండల పరిధిలోని ఈర్లపల్లి, ఎన్కెపల్లి, కమ్మెట, బస్తేపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరాథం పడుతున్నారని, మళ్లీ కేసీఆరే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి



రుణమాఫీ విషయంలో దేవుళ్ళపై ఒట్లు పెడుతున్నారని, తనపై నమ్మకం లేకే దేవుళ్లపై ఒట్లు వేయడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపిస్తే తెలంగాణ ప్రజల కోసం ఢిల్లీలో గొంత్తెతుతాడని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింలు, మాజీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు శేరి రాజు, మద్దెల చింటు, మహేందర్, రాంచెంద్రయ్య, శ్రీనివాస్, దర్శన్, దండు సత్తి, రాములు, డైరెక్టర్లు కృష్ణ, మహేశ్, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## అల్మాస్గూడ రెండో డివిజన్‌లో

## రంజిత్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03): బడంగ్పేట్ అల్మాస్గూడలోనీ రెండో డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా గడపగడప ప్రచారం లో చప్పిడి సంతోష్ రెడ్డి. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆల్మసిగూడ రెండో డివిజన్ పలు కాలనీలలో చప్పిడి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి కీ మద్దతుగా గడపగడప ఉదయము ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు సాయంకాలం 5 గంటల నుండి 8 గంటల వరకు ప్రచారం కొనసాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పార్టీ అని అన్నారు. ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలు ప్రజల అందరికీ అందేటట్లు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగేటట్లు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. అధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ గౌడ్, రామిడి బుచ్చిరెడ్డి, రామిడి మల్లారెడ్డి,ఆర్. కృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి,దిలీప్ రెడ్డి,ఎం.బిచ్చపతి రెడ్డి,కే రాజు యాదవ్,కార్యకర్తలు, అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం బాగుండాలంటే

# బీజేపీని గెలిపించాలి

**-ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 03) ః దేశం బాగుండాలంటే మరోసారి బీజేపీని గెలిపించాలని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం చేవెళ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దేశంలో స్కాంలా కాంగ్రెస్ పార్టీని, దోచుకున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ముచ్చటగా మూడవసారి బాధ్యతలు చేపడుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నాయన్నారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే నరేంద్రమోడీ ప్రధాని కావాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు మధుకర్, శ్రీనివాస్, ప్రవీణ్, ఆశోక్, అభిలాష్, నవీన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఈతకు వెళ్లిన బాలుడు మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 03) ః స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లిన బాలుడు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన ఎదిరె విఠలయ్య రెండవ కుమారుడు ఎదిరె రామకృష్ణ(16) గ్రామంలో 10వ తరగతి పూర్తి చేశాడు. పాఠశాలకు సెలవులు కావడంతో తన స్నేహితులతో కలిసి నిత్యం గ్రామశివారులోని బావిలో ఈతకు వెళ్లేవాడు. శుక్రవారం కూడా స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లాడు. బావితో కాంచి కొట్టగా నీటి అడుగులోపలికి వెళ్లి బురదలో తల చిక్కుకుని మెడకు వైరు చుట్టుకోవడంతో పైకి రాలేకపోయి నీటిలో మునిగి చనిపోయాడు. తోటి స్నేహితులు గమనించి వెంటనే విషయం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు, గ్రామస్థులు బావి వద్దకు వెళ్లి వెతికిన దొరకక్కపోవడంతో బావిలో ఉన్న నీరంతా మోటర్ల ద్వారా బయటకు పంపి రామకృష్ణ మృతదేహాన్ని బయటకు తీశారు. రామకృష్ణ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవాబుపేట, మేజర్ న్యూస్ (మే 03): బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బెడు పత్తేపూర్,గంగ్యాడా గ్రామాలలో బి ఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం మారుమూల ప్రాంతాల్లో వాతావరణం అన్ని విధాలుగా డెవలపింగ్ చేశారన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఒక బీసీ బిడ్డ ముదిరాజ్ కులస్తుడు కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజార్టీతో గెలిపించి బిఆర్ఏస్ అధినేత కేసిఆర్ కు కానుకగా ఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు ఎమ్మెల్యేను తమ ఊరికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా ఎలక్షన్ అనంతరం వికారాబాద్ నుంచి శంకరపల్లి వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు .ఏది ఏమైనా తమను మూడోసారి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు మరోసారి మీకు పాదాభివందనాలు తెలియజేస్తున్నాననీ తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారు తులం బంగారం లక్ష రూపాయలు ఇస్తామని నేటి వరకు కూడా అమలు చేయని ఆరోపించారు. ఒక బస్సు సౌకర్యం మాత్రమే ఆడపిల్లలకు కల్పించి అబద్ధపు మాటలను ఆడుతున్నారని తెలిపారు. 500 కే గ్యాస్ ఉచిత కరెంటు, 2500 మహిళలకు అమలు చేయకుండా ఎన్నికలలో మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారనీ తెలిపారు.ఇది గమనించి వారిని ఓటు రూపంలో నేలకేసి కొట్టాలన్నారు. ఎంపీ ఎన్నికలలో పార్టీ బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్ కు మన ప్రాంతం నుంచి భారీ మెజార్టీని ఇచ్చి కావాల్సిన సౌకర్యాలను మనం పొందాలన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన విధంగా ప్రస్తుతం ఇప్పుడు కూడా పరిపాలన కొనసాగుతుందని ఇచ్చిన హామీలనుతూచా తప్పకుండా నెరవేర్చాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9వ తారీఖున చేస్తామని ఇచ్చి దాన్ని పూర్తిగా మర్చిపోయారని ఓటర్లకు గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకనే ప్రతి గ్రామంలోనూ మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం ,గ్రామాల్లో సిసి రోడ్లు, ఇండియాలో స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు హరితహా ర కార్యక్రమం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దక్కిందని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గానికి డెవలప్మెంట్ కోసం 10 కోట్ల రూపాయలు వచ్చిన సందర్భంలోనూ నవాబ్పేట్ మండలానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి అందులోనూ గంగ్యాడా ,నారే గూడ ఎల్లకొండ వరకు మంచి బీటీ రోడ్డు కోసం నిధులను వినియోగిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఎంపిటిసి దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, శాంతి కుమార్ మహేందర్ రెడ్డి మాణిక్ రెడ్డి బల్వంత్ రెడ్డి జాను నర్సింలు, పరమానందం, పురుషోత్తం, యాపురం బుచ్చయ్య, మాజీ సర్పంచ్గౌడ్స్ రెడ్డి,అంజయ్య, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలి

● జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03): ఇంటర్ సప్లీమెంటరీ పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికా బద్ధంగా పనిచెయ్యాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇంటర్ సప్లీమెంటరీ పరీక్షల లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి తగు చర్యలను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్ష ఫలితాలపైన సమీక్ష నిర్వహించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని విద్యార్థులపై సంబంధిత ఉపన్యాసకులు నిరంతరం సమీక్ష నిర్వహించాలని అన్నారు. కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఈ సందర్భంగా సమీక్షించారు. రాబోయే సప్లీమెంటరీ పరీక్షల కోసం ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పరీక్ష ఫీజు చెల్లించేలా చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు రాజమోహన్, చెన్నయ్య, నర్సింహా రెడ్డి, కుమార స్వామి, సురేశ్వర స్వామి, మంజుల, నర్సిములు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం సిబ్బంది వినోద్, సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.

## విస్తృతంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం

● చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలి

● డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పెంటయ్య



పూడూరు మేజర్ న్యూస్ (మే 03): అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవనోని గూడ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ రంజిత్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు బిజెపి బిఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, నాయకులు రఘురాంరెడ్డి, కాటం రామచంద్రయ్య, గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపాలిటీలో చెక్కు చెదరని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్

మాజీ ఎమ్మెల్యే పైలెట్ అడుగు జాడల్లో కౌన్సిలర్స్



మాజీ ఎమ్మెల్యే పైలెట్‌తో కలిసిన మెజార్టీ కౌన్సిలర్స్

తాండూరు మేజర్ న్యూస్ (మే 03):

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాలిటీ లోని మెజార్టీ సంఖ్యలో నీ కౌన్సిలర్స్ తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి అండగా నిలిచారు. ఈ మేరకు శుక్రవారం నాడు తాండూరు టౌన్‌లోనీ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో పలువురు మెజార్టీ కౌన్సిలర్స్ పైలెట్ రోహిత్ రెడ్డినీ కలసి తాము బి ఆర్ ఎస్ పార్టీ లోనే ఉంటూ తమకు అండదండగా ఉంటామని పేర్కొన్నారు. తాండూరు మున్సిపాలిటీ లో మొత్తం 36మంది కౌన్సిలర్స్ సంఖ్య ఉన్నది. ఇందులో 14 మంది కౌన్సిలర్స్ ప్రత్యేకంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితొ కలిసి అన్నీ విశాయలపై చర్చించి తమకు అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. గతంలో కౌన్సెళ్ల పాటు బి అర్ ఎస్ పార్టీ లో రెండు గ్రూప్ లుగా ఉంటూ ఏళ్ల పాటు గొడవలతో నే పాలన చేశారు. మాజీ మంత్రి మహేందర్ రెడ్డి తోని అండగా ఉన్న కొందరు కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ లొకి వెళ్లగా బిఅర్ఎస్ పార్టీనీ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డినీ నమ్ముకొని ఉన్నా కౌన్సిలర్స్ ఇప్పుడు పైలెట్ కు అండగా నిలిచారు. నమ్ముకున్న వారికి ఎంతో మేలు చేసే గుణం రోహిత్ రెడ్డికీ ఉండడంతో మెజార్టీ కౌన్సిలర్స్ పైలెట్ ను వాదుల లేక ఆయన వెంట ఉండడానికి సిద్దం అయ్యారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్స్ మాట్లాడుతూ... తాము బిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ రోహిత్ రెడ్డి వెంటనే ఉంటాం అనీ అన్నారు. పైలెట్ అంటేనే అభివృద్ధి అభివృద్ధి అంటేనే పైలెట్ అని వారు పేర్కొన్నారు. రోహిత్ రెడ్డినీ అనవసరంగా దూరం చేసుకున్నామని ఇప్పుడు అందరూ బాధ పడుతున్నారు అని వారు పేర్కొన్నారు.

## మోసగాళ్ళకు మోసగాడు రేవంత్ రెడ్డి

● అబద్దాలు చెప్పి అధికారంలోకి వొచ్చి ప్రజలను మోసం చేశారు ● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (మే 03): పార్లమెంట్ ఎన్నికల లో బాగంగా పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ పెద్దేముల్ గ్రామాల్లో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్‌కి ఓటు వేసి మోసపోయారు కష్టాలు కొనితేచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి హామీలన్ని మోసపూరతమే, మోసం చేసి అధికారం లోకి ఉన్న కరెంట్ ఇవ్వడం చేత కావడం లేదు. కనీసం తాగునీరు సరఫరా చేయడం లేదు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఇవ్వడం ఆపేశారు. మహిళకు రూ. 2,500, యువతులకు స్కూటీలు ఇస్తా అని ఆశ చూపి మోసం చేశారు..ఆగస్టు 15న రుణమాఫీ కాకపోతే స్ధానిక ఎంఎల్ఏ రాజీనామా చేస్తారా? ఈ ఎన్నికల్లో రైతులు మరోసారి తప్పు చేయద్దు..కొండాకు ఓటు వేసి వృథా చేసుకోవద్దు..బీఆర్ఎస్ హయాంలో సబ్బండ వర్గాల సంక్షేమం, కావాలంటే ప్రజల మనిషి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించండి.లోక్ సభ ఎన్నికలలలో కారు గుర్తుకు ఓటు వేయండి. కాసాని జ్ఞానేశ్వర్‌కి ఓటువేసి భారీ మెజార్టీ తో గెలిపించాలీ అని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యేక్షుడు కోహిర్ శ్రీనివాస్, ఉపేందర్,రుక్మా పూర్ రమేష్,శ్రవణ్ కుమార్,రవి నాయక్ జనార్దన్ రెడ్డి,హైదర్ ,శ్రీనివాస్ రెడ్డి, శిబ్లీ,డి వై ప్రసాద్,నాగులపల్లి శ్రీనివాస్ జనగాం వెంకటప్ప, బి. అనంతయ్య, బాలప్ప, బి.ఆర్. ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద బోరు



పూడూర్, మేజర్‌న్యూస్ (మే 03): పూడూరు మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన అతి పురాతన సుప్రసిద్ధ శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య తన సొంత నిధులతో బోర్ వేయించారు. ఉత్సవాలు సమీపిస్తున్న వేళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సమస్యను తీర్చడానికి బోరు వేయించినట్లు తెలిపారు. విపరీతమైన ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాలను పెంచాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మాజీ సర్పంచ్ పెంటయ్యను తను చేస్తున్న సేవలను చూసి అభినందిస్తున్నారు.

# ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

## మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03)ః ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. శుక్రవారం కలెక్టర్ గౌతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. కీసర మండలంలోని బోగారంలోని హోలీ మేరీ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్,ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు.



మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్ లో పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటరు రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లను, ఓటింగ్ సరళని ఆయన పరిశీలించారు. శుక్రవారం నుంచి మే 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులందరూ వినియోగించుకొనుటకు ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో రజిని, హసీనా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓటుహక్కును వినియోగించుకున్న 12మంది వృద్ధులు

## ● వివరాలు వెల్లడించిన మండల ఎన్నికల ఇంచార్జ్ నకిరెకంటి యాదయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 03): లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మాడ్గుల మండలంలో 12డి ఫారం ద్వారా హోం ఓటంగ్‌కు 15మంది వృద్ధులు, దివ్యాంగులు, ఇంటి నుండి కదలలేని వారు అర్హత పొందగా వారిలో తొలిరోజు 12మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు మండల ఎన్నికల ఇంచార్జ్, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నకిరెకంటి యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్ అధికారులు, సిబ్బంది బృందం మండలంలోని కొత్తబ్రాహ్మణపల్లి, పాతబ్రాహ్మణపల్లి, ఇర్విన్, ఆర్కపల్లి గ్రామాలతో పాటు నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చేరుకొని హోం ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా కొత్త బ్రాహ్మణపల్లిలో మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తండ్రి తుమ్మ స్లీవారెడ్డితో పాటు ఇదే గ్రామానికి చెందిన బోయపాటి టెక్లమ్మ, తుమ్మ మర్రెడ్డి, మారంరెడ్డి తామస్‌రెడ్డిలు, పాత బ్రాహ్మణపల్లిలో ఇద్దరు, ఇర్విన్‌లో నలుగురికి ఒకరు మాత్రమే ఓటుహక్కును వినియోగిం చుకోగా ఆర్కపల్లిలో నలుగురు, చౌటకుంట తాండలో ఒకరు హోం ఓటింగ్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించు కున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి యాదయ్య మాట్లాడుతూ 12 డి ఫారం ద్వారా హోం ఓటింగ్‌కు దరకాస్తు చేసుకున్నవారికి ఈనెల 3, 4 తేదిలలో ఓటుహక్కును వినియోగించుకు నేందుకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని, తొలిరోజు ఓటుహక్కును వినియోగించు కోలేని వారు శనివారం తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, లేని పక్షంలో లోక్‌సభ ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హత కోల్పోవడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో తొలిరోజు 77మంది హోం ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు , అదే విధంగా 24మంది ఉద్యోగులు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్ తెలిపారు.



కొత్త బ్రాహ్మణపల్లిలో ఓటుహక్కును వినియోగించుకుంటున్న స్లీవారెడ్డి

# సూక్ష్మ పరిశీలకుల ఎంపిక పూర్తి

## 7న కూకట్ పల్లి జేఎన్టీయూలో శిక్షణ



సూక్ష్మ పరిశీలకులను ఎంపిక చేస్తున్న కలెక్టర్ గౌతం, సాధారణ పరిశీలకులు డా.ప్రియాంక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03)ః మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణలో భాగంగా సూక్ష్మ పరిశీలకులను ఆన్ లైన్ ద్వారా ఎంపిక చేశారు.మల్కాజిగిరి లోక్ సభ సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా, ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం ల సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా సూక్ష్మ పరిశీలకులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన సూక్ష్మ పరిశీలకులకు నెల 7 వ తేదీన కూకట్ పల్లి లోని జేఎన్టీయూలో సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, డీఈఓ ఐ.విజయ కుమారి,అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పోస్టల్ ఓటింగ్ సౌకర్యం

## ● మే 8 వరకు ప్రభుత్వ పాఠశాల నెం.1 సాయిపూర్, తాండూర్ యందు అవకాశం ● సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాసరావు ● కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ అదనపు కలెక్టర్ ఉమా హారతి



అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం.

తాండూరు మేజర్‌న్యూస్ (మే 03)ః నేడు తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిహెచ్ఎస్ నెంః 1 పాఠశాల తాండూర్‌లో విఎఫ్సి (ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం) ఏర్పాటు చేయడమైనదని సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ గారు మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలలో ఫారం – 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు అందరూ నేటి నుండి మే 8 వరకు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసుకోవడానికి ఉందన్నారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం యందు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సీసీ కెమెరాలు పోలింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో 4 పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయనానరు. అనంతరం విఎఫ్‌సిని ట్రైని అదనపు కలెక్టర్ఉమా హారతి సందర్శించారు.

## భారతదేశ ప్రగతి, ప్రజలకు రక్షణ

# బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం

## – బిజెపి నేత మెగావత్ పాండునాయక్



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 03): భారతదేశ ప్రగతి, ప్రజలకు రక్షణ ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నందిగామ మండల బిజెపి నేత మెగావత్ పాండునాయక్ అన్నారు. గడిచిన పదేండ్ల కాలంగా నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సాహసోపేత నిర్ణయాలు, సంక్షేమ పథకాలకు అన్నివర్గాలు జేజేలు పలుకుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రంలో పాండునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు మెజార్టీ స్థానాలను దక్కించుకొని నరేంద్రమోది ముచ్చటగా మూడోసారి ప్రధానిగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి ఉగ్రవాదంపై ఉక్కుపాదాన్ని మోపి దమ్ము , ధైర్యం ఉన్న ఏకైక ప్రభుత్వంగా పేరొందినట్లు తెలిపారు.దేశ రక్షణ కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తితో పాటు దేశభక్తి అలవర్చుకోవాలని పాండునాయక్ సూచించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిని డీ.కే అరుణమ్మను ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించాలని పాండునాయక్ కోరారు.

# జిల్లాలో నేటి నుండి పోలీసు యాక్ట్ అమలు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03)ః జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని "నేటి నుండి మే 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని" జిల్లా ఎస్పీ కోటి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కలిగే ఏం విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని చెప్పారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని, అనుమతులు లేకుండా పై చర్యలకు పాల్పడిన, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన సదరు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# రూ.1.25 లక్షల విలువ గల ఐదు కిలోల ఎండు గంజాయి స్వాధీనం



ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 03)ః వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ. 1.25 లక్షల విలువైన ఐదు కిలోల ఎండు గంజాయిని ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ ఆర్పీఎఫ్ సిఐ రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు మదన్ కుమార్, ఆనంద్ కుమార్ పాల్, రమేష్ దాస్, జిఆర్పి ఎస్ఐ శంకరయ్య తదితరుల బృందం గురువారం తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ట్రైన్ నెం.11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లోని ఖి4 కోచ్‌లో తనిఖీలు చేస్తుండగా, బ్రౌన్ కలర్ ప్లాస్టిక్ టేప్‌తో చుట్టబడిన 01 ప్యాకెట్‌తో కూడిన 01 అన్‌క్లెయిమ్ చేయని బ్యాగ్‌ని కనుగొన్నారని చెప్పారు. తనిఖీ చేయగా, అది సుమారు ఐదు కిలోల బరువున్న ఎండు గంజాయి అని, దాని విలువ ప్రభుత్వ లెక్కల రూ. 1.25 లక్షలు ఉంటుందని చెప్పారు. ఎండు గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ రైల్వే పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు.

# ఇచ్చుకో, పుచ్చుకో, అందినకాడికి దంచుకో!

- చీర్యాల్ పంచాయతిలో గాడితప్పిన పరిపాలన
- ప్రత్యేకాధికారుల పాలనలో అనుకున్నవి అందితే ఒకలా లేకుంటే మరోలా
- చీర్యాల్ ఇష్టారాజ్యంగా షెడ్లు, గోదాములు, భవన నిర్మాణాలు
- ఓ ప్రత్యేక టీంను ఏర్పాటు చేసుకొని మరి వసూలు



.చీర్యాల్ హిడెల్ గార్డెన్స్ ఎంట్రీ దారిలో ఏర్పాటు చేసిన మడిగెలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ః దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్కదిదుకోవాలన్నారు పెద్దలు అచ్చం అదే సామేతను పోలుపోకుండా పాటిస్తున్నట్లు కనిపిస్తుంది చీర్యాల్ గ్రామపంచాయతి ప్రత్యేకాధికారి అధికార బృందం. గ్రామపంచాయతి పాలకవర్గం పరిపాలన సమయంలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదంటూ తెల్లవారుజాము నుండి ప్రత్యేక పోలీస్ బలగాలతో మరి కూల్చారు. కాని అందేందో మరి పాలకవర్గం వారి పరిపాలన సమయం పూర్తికాగానే అంతా మా ఇష్టం అందితే ఒకలా లేకుంటే మరోలా అన్నట్లుగా ప్రత్యేకాధికారులు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. మేం చాలా స్ట్రిట్ కూల్చిన వద్ద ఇటుక కదులనివ్వం అంటూ ఉపన్యాసాలు పలికితే సరే కాని కళ్లముందే అక్రమంగా పంచాయతి పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తుంటే ఎందుకు కనిపించడం లేదో అర్థం చేసుకోవచ్చు వారి విధానమని స్థానికులు పేర్కొంటున్నారు.



చీర్యాల్–కీసర దారిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న షెడ్డు.

**ఇష్టరాజ్యంగా ప్రధాన దారిలో షెడ్డు, గోధాములు నిర్మాణాలు...**

చీర్యాల్ గ్రామపంచాయతి రెవన్యూ పరిధిలో ఇష్టారాజ్యంగా పంచాయతికి లక్షలో గండి కోడుతూ షెడ్లు, మడిగెలు, గోదాములు ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం పంచాయతి అధికారి, ప్రత్యేకాధికారి ఆ దారి గుండా ప్రయాణం చేస్తున్న చర్యలు తీసుకోకుండా ఎవ్వరైన ఫిర్యాదు చేయండి అంటూ పేర్కొంటుండటం అందులో ఏ మతులబ్ ఉందో అర్థం కావడం లేదు. కాని ప్రత్యేకాధికారి, కార్యద ర్శి బృందం వారి కంటూ కొంతమంది యువకులను గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తుండటం ఆశ్చర్చం కలిపిస్తుంది. చీర్యాల్ ప్రధాన చౌరస్తా నుండి కీసర దారిలోని హిడెన్ గార్డెన్స్ కాలని దారిలో ఏర్పాటు చేస్తున్న షెల్టర్లు, ఆ పక్కనే ఏర్పాటు చేస్తున్న మరో షెడ్డు, యాద్గార్‌పల్లి–కీసర దారిలోని చీర్యాల్ రెవన్యూలో ఏర్పాటు చేస్తున్న షెడ్డుపై చీర్యాల్ రెవన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 88లోని మరో షెడ్డుకు సంబంధించి ఇప్పటి కైనా ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతి అధికారి చర్యలు తీసుకుంటారో లేక ఇవ్వని మాముల్లే కదా అంటారో వేచి చూడాలి.



యాద్గార్‌పల్లి–కీసర దారిలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న గోదాం.

## ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాలకుర్తి శేషగిరిరావు



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 03)ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి బిజెపి లోకసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్ ) తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాలకుర్తి శేషగిరి రావు కోరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి వన్నె తెచ్చే విధంగా 370 ఆర్టికల్, త్రిపుల్ తలాక్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని బలిష్టమైన రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాల్లోనే ఒక బలమైన దేశంగానెలకొల్పారని అన్నారు.జరుగనున్న ఎన్నికల్లో మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిగా చేయాలంటే పార్లమెంటుకు 400 మందికి పైగా లోక్ సభ స్థానాలు గెలిపించాల్సిన బాధ్యత అందరి ఫైన ఉన్నదని పేర్కొన్నారు.మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 03)ః మండలంలోని చెల్లాపూర్ గోక పస్లోది గ్రామంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించరు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6గ్యారెంటీ ప్రజలకు తెలుపుతూ హస్తం గుర్తు పై ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శరణయ్య కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజప్ప అల్లపురం రమేష్ మాజీ వార్డ్ మెంబెర్ సుంకరి శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఎం రాఘువేందర్ సి కుర్మప్ప పవన్ కే రాజు డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం : కౌన్సిలర్ కౌడే మహేష్

- మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని తన వార్డులో ఇంటింటి ప్రచారం



: ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 3) : మేడ్చల్ పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వదించి పంపించిన మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా తెలంగాణ వాదం పార్లమెంటులో గట్టిగా వినిపించాలన్న ప్రజల తరపున పోరాడే నాయకులు బీఆర్ఎస్ పార్టీ వారే అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజలందరి అభ్యున్నతికి కృషి చేసి ప్రజల్లో ఆనందాన్ని నింపారని, కాంగ్రెస్ మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెరువుకొమ్ము శేఖర్ గౌడ్, మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణుచారి, నాయకులు పెంజర్ల భాస్కర్ యాదవ్, కౌడే శ్రీశైలం కురుమ, లవంగు శైలేందర్ వంజరి, విజయ్ కుమార్ చారి, రఘు, ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, అత్వెల్లి బాబు గౌడ్, నాచారం బాల మల్లేష్ యాదవ్, రఘు, చింటు, నాగరాజు వంజరి, ధృవరాజ్ ముదిరాజ్, మనీష్ రెడ్డి, రవి, అఖిల్, సాయి, చింటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



వంశీచంద్‌రెడ్డికి మద్దతు తెలపాలని ముస్లిం సోదరులతో కోరుతున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 3): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మస్జీద్‌ల దగ్గర ముస్లిం సోదరులను కలిసి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డికి మద్దతు తెలపా లని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్త, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్, మురారి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ హమీద్, జీ.రాము, సయ్యద్ అశ్వాక్, కలీం, ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్

- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 03)ః పేదల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్, కుసుమసముద్రం, చెరువు ముందలి తండా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని చెప్పారు. చేవెళ్ల అభివృద్ధి జరగాలంటే రంజిత్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయ గౌడ్, సీనియర్ నాయకులు జలీల్, ఎస్టీ సెల్ నాయకులు విఠల్ నాయక్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ఉపాధి హామి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 03)ః
మండలంలో ఇముడాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ముందుగా శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ పూజ చేసుకొని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కీ కారు గుర్తుపై ఓటు వేయాలని బీఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరు తో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేసింది అన్నారు. రైతులకు 500బోనస్ ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదు అన్నారు. మహిళకు నెలకు 2500 నగదు వేస్తామని ఇంకా ఇప్పటి వరకు వెయ్యలేదు అన్నారు కాబట్టి ఈ ఎంపీ ఎలక్షన్ లో కారు గుర్తు పై ఓటు వేసి మన్నే శ్రీనివాస్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలనిప్రజలను కోరారు. ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భీములు అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ డైరెక్టర్ నరసింహులు వెంకటప్ప బసప్ప రములు విష్ణు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు చేరిక









కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 03): అధికార కాంగ్రెస్ పార్టీలోని భారిగా చేరికలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందని నాయకులు, ప్రజా ప్రతినిధులు చేవేళ్ళ ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపించాలని సంకల్పంతో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మండలంలోని ఆకుమైలారం గ్రామ సర్పంచ్ గొరిగె కళమ్మరాజు, ఉపసర్పంచ్ ఎడ్ల రామ్‌రెడ్డి, 100 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన నాయకులు అచ్చున మల్లేష్, ఎడ్ల అమరేందర్‌రెడ్డి, పొల్కంపల్లి కృష్ణ, బూచిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శివారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కృష్ణ నాయక్  అండెకార్ సురేందర్‌రెడ్డి, గౌర శ్రీశైలం, రావుల జంగయ్య, గుర్రం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

★★నేదునూరు గ్రామ మాజీ సర్పంచ్ పెద్దింటి యాదిరెడ్డి  శుక్రవారం సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో సరికొండ మల్లేష్, పడమటి సురేందర్‌రెడ్డి, సేల్వర్ పరమేష్, ఎగిరిశెట్టి నర్సింహ, గడిగె రాములు గౌడ్, ఎండి.పర్వేజ్, చోటు, బాస్కర్, వెంకటేష్, సాదమ్, అజరుద్దిన్, ఆసీఫ్, సోహల్, ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

★★మీర్‌ఖాన్‌పేట్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు బూచిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 10 మంది నాయకులు కార్యకర్తలు కెఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రె స్ పార్టీలో చేరారు.

★★ముచ్చర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఇంజమూరి రామచెంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి,కేఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

★★పులిమామిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కెఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పాపగళ్ల మహేష్, అరుణ్, రంజిత్, పి.మహేష్, భిక్షపతి, కృష్ణ, వెంకటయ్య, యాదగిరి, కార్యక్రమంలో పులిమామిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 03): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌కు మద్ధతుగా శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో భారతరాష్ట్రసమితి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. ఉదయం 7గంటలకు స్థానిక కెనరా బ్యాంకు వద్దనుండి ప్రారంభించే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం లక్ష్మీనర్సింహ్మారెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో గులాభి జెండాను ఎగురవేసేందుకు  చేపట్టే ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కో-ఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మీనర్సింహ్మారెడ్డి కోరారు.

# ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కరోల్ ఫుర్టాడో

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ ఏడాది మే 1 నుండి అమల్లోకి వచ్చేలా మూడు సంవత్సరాల పాటు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కరోల్ ఫుర్టాడో నియమితులైనట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కరోల్ ఫుర్టాడో నియామకాన్ని ఆమోదించింది. బ్యాంక్ తదుపరి 8వ ఎ జి ఏం బ్యాంక్ తన వాటాదారుల ఆమోదాన్ని కోరుతుంది. ఫుర్టాడో బ్యాంక్ ప్రారంభం ఉన్నారు. చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ అండ్ సర్వీస్ క్వాలిటీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్స్ సిబిఓ తో సహా పలు కీలక పదవులను చేపట్టారు. ఏం ఎస్ ఫుర్టాడో ప్రముఖ వ్యాపారం, బ్యాంకింగ్ కార్యకలాపాలు, క్రెడిట్, అనుభవంతో వస్తుంది. ఉజ్జీవన్‌కు నిర్మించిన నాయకత్వ బృందంలో ఆమె కీలక సభ్యురాలు. -ఏం ఎఫ్ ఐ నుండి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా సంస్థ యొక్క పరివర్తనలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఉజ్జీవన్‌ను పని చేయడానికి ఒక గొప్ప ప్రదేశంగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె గతంలో ఏ యెన్ జెడ్ బ్యాంక్ మస్కట్ సెంచూరియన్ బ్యాంక్ లిమిటెడ్‌తో కలిసి బాధ్యతలు నిర్వహించారు . 2009లో, కరోల్ ఆమె ప్రదర్శించిన వృత్తిపరమైన నిబద్ధతకు గుర్తింపుగా ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ ద్వారా ఫైనాన్షియల్ ఉమెన్స్ అసోసియేషన్ అవార్డును అందుకున్నారు. ఆమె మౌంట్ కార్మెల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, బెంగుళూరు నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్, బోస్టన్ నిర్వహిస్తున్న వ్యూహాత్మక నాయకత్వ కార్యక్రమాలలోపాలు పంచుకున్నారు

# అతూల్ కుమార్ అంజన్‌కు సిపిఐ నాయకుల ఘన నివాళి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 03) : ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు అతూల్ కుమార్ అంజన్ మృతి చెందిన సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండల సిపిఐ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రావినారాయణ రెడ్డి నగర్ కాలనీలో ఆయన చిత్ర పటానికి వివిద ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అతూల్ కుమార్ అంజన్ సిపిఐ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి జాతీయ కౌన్సిల్‌లో అనేక పదవులు చేపట్టారన్నారు. పార్టీలో అంతర్గత సమస్యలు వచ్చినప్పుడు సంస్థాగతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సిద్ధహస్తుడన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. తన ఆకరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. ఆయన చూపించన మార్గం ఎంతో మందికి ఆచరణీయం అన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పాటు పని చేసి రైతు సమస్యల పై అనేక ఐక్య పోరాటాలు చేశారన్నారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైకరిని ఎండగట్టి రైతు చట్టాల పై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, ఏఐటియూసీ నాయకులు, మహిళా సంగాం నాయకులతో పాటు వివిద ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు రాష్ట్ర వేతన సవరణ సంఘంకు విన్నవించింది. పెరిగిన ధరలు, జీవన వ్యయం దృాఎష్టిలో పెట్టుకుని నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ.35 వేలు ఉండేటట్లు చూడాలని, 51 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తదితరుల నేతృాఎత్వంలోని ప్రతినిధి బృాఎందం శుక్రవారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్.శివశంకర్ ను కలిసి నాలుగో తరగతి ఉద్యోగుల ప్రతిపాదనలు అందచేశారు. అనంతరం గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ లు మాట్లాడుతూ పలు ప్రభుత్వ శాఖల్లో పార్ట్ టైం, డైలీ వేజెస్, ఎన్ఎంఆర్ లుగా 30 ఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ తక్కువ వేతనం ఇస్తున్నారని, దీని దృాఎష్ట్యా కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. 10 ఏళ్లుగా యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు 5 ఇంక్రిమెంట్లు ఇస్తున్నారని, వీటిని ఏడుకు పెంచాలని చెప్పారు.  రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కొంగర కలాన్ కు మారడం వల్ల కేవలం 15 శాతం హెచ్ఆర్ఏ ఇస్తున్నారని, కొత్త పీఆర్సీ లో 30 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని కోరారు. అటవీ, సహకార, పంచాయతీరాజ్, నీటి పారుదల, జూపార్క్ లలో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్తామని వివరించారు. తమ ప్రతిపాదనల పట్ల పీఆర్సీ  కమిటీ చైర్మన్ శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో  ఖాదర్ బిన్ హుస్సేన్, పి.రాజేందర్, కృాఎష్ణవేణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ - నాలుగవ త్రైమాసికం ముగింపు

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ (ఇండియామార్ట్ గా లేదా కంపెనీగాసూచించబడిన),మార్చి 31,2024 తో ముగిసే పూర్తి సంవత్సరం నాలుగవ త్రైమాసికం కోసం తమ ఆర్థిక ఫలితాలను శుక్రవారం  ప్రకటించింది. ఈ సందర్భంగా  ఈ సామర్థ్యంపై వ్యాఖ్యానిస్తూ,ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దినేష్ అగర్వాల్ ఇలా అన్నారు. ఆదాయం, డిఫర్డ్ రెవిన్యూ, లాభాలు నగదు ప్రవాహాల్లో స్థిరమైన వృాఎద్ధితో మేము ఆర్థిక సంవత్సరాన్ని ముగించాము .గొప్ప ఉత్పత్తి మరియు కస్టమర్ అనుభవాన్ని వారికి కేటాయించడం ద్వారా ఆన్‌లైన్ లో వృాఎద్ధి చెందడానికి మరిన్ని వ్యాపారాలను ఆరంభించడంపై మా దృాఎష్టి కేంద్రీకరించబడిందని తెలిపారు .కార్యకలాపాల నుండి శక్తివంతమైన నగదు ప్రవాహం మా విలువ ప్రతిపాదనను మరింత శక్తివంతం చేయడంలో నిరంతర పెట్టుబడుల నేపధ్యంలో,వ్యాపారాల మధ్య పెరుగుతున్న ఇంటర్‌నెట్ అనుసరణలో స్థిరమైన లాభదాయక మైన వృాఎద్ధిని మేము నమ్ముతున్నాం అన్నారు. ఎఫ్‌వై2024 వెర్సస్ ఎఫ్‌వై2023 రూ.1,197 కోట్ల కార్యకలాపాలు నుండి మొత్తం ఆదాయం, వైఓవై వృాఎద్ధి 21%, ఈబీఐటీడీఏ లాభం 29%కి ప్రాతినిధ్యంవహించే రూ. 334 కోట్లకి స్వతంత్ర ఈబీఐటీడీఏ కార్యకలాపాలు నుండి ఉత్పన్నమైన మొత్తం నగదు రూ. 559 కోట్లు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రతి షేర్ కు రూ.20 ఆర్థిక డివిడెండ్ ను సిఫారసు చేశారు.క్యూ4 ఎఫ్‌వై2024 వెర్సెస్ క్యూ4 ఎఫ్‌వై2023 ఈరూ.315 కోట్ల కార్యకలాపాలు నుండి మొత్తం ఆదాయం, వైఓవై వృాఎద్ధి 17%, ఈబీఐటీడీఏ లాభం 30%కి ప్రాతినిధ్యంవహించే రూ. 90 కోట్లకి స్వతంత్ర ఈబీఐటీడీఏ కార్యకలాపాలు నుండి ఉత్పన్నమైన మొత్తం నగదు రూ. 260 కోట్లు.మొత్తం ఆర్థికపరైన ప్రధానాంశాలు (క్యూ4 ఎఫ్‌వై2024):  ఇండియామార్ట్ కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయాన్ని రూ. 315 కోట్లతో పోల్చినప్పుడు గత ఏడాది ఇదే త్రైమాసికం సమయంలో రూ. 269 కోట్లకు ఉంది, ఇది 17% వృాఎద్ధిని సూచిస్తోంది. దీనిలో ఇండియామార్ట్ స్వతంత్ర ఆదాయం రూ. 299 కోట్లు బిజీ ఇన్ఫోటెక్ ఆదాయం రూ. 14 కోట్లు ఉంది, ఇది వైఓవై ఆధారంగా వరుసగా 17%, 24% వృాఎద్ధిని నమోదు చేస్తోంది. కస్టమర్ నుండి కలక్షన్స్ 16% వృాఎద్ధి చెంది, త్రైమాసికానికి రూ. 484 కోట్లకు పెరిగాయి, ప్రాథమికంగా స్వతంత్ర కలక్షన్స్ రూ. 465 కోట్లు మరియు బిజీ ఇన్ఫోటెక్ కలక్షన్స్ రూ. 18 కోట్లు 16%, 24% వృాఎద్ధిని వరుసగా సూచిస్తున్నాయి. మార్చి 31, 2024న డిఫర్డ్ రెవిన్యూ రూ.1440కి పెరిగింది, ఇది 24% వైఓవై వృాఎద్ధిని సూచిస్తోంది. దీనిలో ప్రాథమికంగా ఇండియామార్ట్ స్టాండ్అలోన్ డిఫర్డ్ రెవిన్యూ రూ.1395 కోట్లు, బిజీ ఇన్ఫోటెక్ డిఫర్డ్ రెవిన్యూ రూ.43 కోట్లు ఉన్నాయి. వైఓవై ఆధారంగా వరుసగా 23%, 59% వృాఎద్ధిని నమోదు చేస్తున్నాయి.